

# గండం గడిచింది!

నాకు జాతిద్వేషం లేదని ఋజువు చేసుకోవటానికీ, ఆంధ్రుల శౌర్యమూ, పరాక్రమ విశేషాలు, కొత్తరుచిచూపించటానికీ, అవాళ ఆదివారం వుదయం నాకు అవకాశం దొరకబట్టి- అయ్యరు గారికి నాయెడల సుహృద్భావం కొత్తకలిగి, క్రమేణా మామైత్రి అన్యోన్యానురాగాలతో, వుభయుల గృహచ్ఛిద్రాలూ కలబోసుకుని చెప్పుకోనుకునే స్థితివరకూ దిగజారటమూ, యావదాంధ్రులకూ గర్వకారణమని నే ననుకుంటున్నాను.

అయ్యరుగారింట్లోకి తేలు రావటం, అందులో ఆదివారంనాడు వుభయులమూ యింట్లో వున్నప్పుడే- ఆయనకు ముచ్చెమటలు పోసి మంచమెక్కి కూర్చోవడమూ, ఆ తర్వాత నేను నా శౌర్య పరాక్రమాలు

పురాణం సుబ్రహ్మణ్యశర్మ

విజృంభించగా 'సిరికిం జెప్పడు శంఖచక్ర యుగమున్...' అన్నట్లుగా పరిగెత్తిన ముద్నా (మా ఆవిడ చెప్పదీసుకుని నాకివ్వ కాతరే వొచ్చిందనుకోండి) ఆ అయ్యరుగారి భార్య విభీతహరిణేక్షణ, క్షమించాలి! ఇక్కడకథ కొంచెం ఆపు చెయ్యవలసి వచ్చినందుకు విచారంగావుంది. ఆ అయ్యరుగారి భార్య మీదుగా యీ చచ్చుకథ ముందు నడవబోతుందని యెవరైనా అపోహపడితే వారు చాలా ఆశాభంగం చెందవలసివస్తుంది.) ఆవిడ గజగజా వొణికిపోతూంటే నా ప్రాణాని కెంతో హాయిగా వుందిస్మండీ!

చివరికి ఆ తేలుని 'ఎటాగో' చంపాను.

ఆవిడవద్దంటూంటే కాఫీకూడాయిచ్చింది. మా ఆవిడ నన్ను యెంతో మెచ్చుకుంది. పుట్టి పుణ్యాన తను వీరపత్ని అయికూర్చుంది అందులో ఢిల్లీలో గదిన్నర వాటాలో వుంటూన్నప్పటికీ.

ఏతావాతా చెప్పొచ్చే దేమిటంటే, యిట్లా మనయిరుగుపొరుగువాళ్ళు చిన్నచిన్న కష్టాల్లో పడుతుంటే తప్ప రాష్ట్రేతరాంధ్రుల సాహసపరాక్రమాలు రాజధానిలో చూపెట్టడం సాధ్యపడదు. ఏదో మనమూ మనమూ భాయీలుం గనుక యిదంతా జరిగే గాని ప్రదేశ్‌లో కొత్త అటు జరిగినా యిటు జరిగినా సర్దుకుపోవటం మామూలే (సంజీవరెడ్డిగారు చెప్పినట్లు...రాజకీయాలు మాట్లాడనని లెంపలేసుకుంటున్నాను. మా గవర్నమెంటు సర్వీసులో రాజకీయాల ప్రసక్తి రాకూడదు. అంతే కాదు దురుసుతనం కూడా పోయాక యిక ఆంధ్రత్వం యేముంటుంది చెప్పండి! కథానికా శిల్పం యిక్కడ దెబ్బతింటున్నదని నా శ్రేయోభిలాషులు గోల పెడ్తారు. వాళ్ళనిగ్గోసిరి! 'నా వృషిః కురుతే కావ్యమ్' నిరంకుశాః కవయః అన్నారు మనపూర్వులు. చెప్పకోవయ్యా నీదిక్కున్న చోట...ఎవ్వరేమనుకొన్న నా కేటి కొరత, నాయిచ్ఛయే గాక నాకేటి వెరపు' తెలుగు పద్యపాదాలు వుటంకిస్తున్నప్పుడు కొత్త అక్షరాలు యిటూ యిటూ పడ్డాయి. లిపి సంస్కరణలో ఆ అక్షరాంద్రాలన్నీ సర్దుకుందాం. ఇక ప్రస్తుతానికి వస్తే—)

కథా ప్రారంభం పెట్టిదనిక—

ఇందులో స్త్రీ పాత్రలు రాకూడదనుకున్నాను. కాని శృంగారం హాస్యం లేకున్నట్లు రాకుండా పాఠకులకి తగిలే— కాని... కావ్యానందం సిద్ధించడమెల్లాగ? రససిద్ధాః కవీశ్వరాః! అన్నారాయె. (కొట్టు! నాకు సంస్కృతం ఒక్క అక్షరంముక్క రాదు. కేవలం సంరక్షణార్థం అయం పటాటోపః, నారికేళ పటీక్రమః, కథల్లోకి-న పండితః గాడ్ని. కొత్త చాలాగా దర్జాగా వుంటుంది. ఇంటిపేరును చూసేనా పాఠకులు నాకు పోతారని-నా భ్రమ!)

మా ఆవిడకు నిద్రపట్టని జబ్బొకటుంది.

# ★ గండం గడిచింది ★

అయ్యరుగారి భార్యకుకూడా నిద్రపట్టదను కోండి. రేపొద్దు జైలూ వస్తాయేమోనని ఆవిడ భయం కావచ్చు! మొగుడుగారు యింట్లో వున్నంతసేపూ ఆవిడకు తలనొప్పో, వికారమో, కాళ్లు పీక్కుపోవటమో అన్నీ కలిసో, విడివిడిగానో వచ్చి తీరుతాయి. నేను అమృతాంజనం ఆవిడకోసమే కొన్నానని మా యింట్లోమనిషి చిరచిర లాడుతుంది. క్రీస్తు ప్రభువు యేం చెప్పాడో గురజాడ అప్పారావుగారూ అదే చెప్పారు ముత్యాల సరాల్లో-'స్వంతలాభం కొంతమానుకు'... పద్దెర్చేసి చూద్దం తప్పిస్తే యేమన్నా వింటేనా? పాఠకులు యే విధంగా అనుకుంటారో అదే ఫణితిని తూ. చా. తప్పకుండా మావత్తు కథా—కమామీషు అయ్యరుగారి రెండో పెళ్ళి పెళ్ళాం మీదుగా-(ఐనా యీ రోజుల్లోకూడా సెకండుహాండు మ్యారేజి బాద ప్లాటు అల్లుకుని కొత్త చమత్కరించా ని యే రచయితా కొత్త కాలగమనం తెలి నవాడు అంత చచ్చుపూహ చెయ్యడు! ఇంగ్లీషులోకూడా అపభ్రంశాలు ...ర్లుతాయి. రాసిందికొట్టేసే అలవాటు లేదు.) అంటుంది అనుకుంటుంది ...ల్లాలు. దీనికితోడు (అయ్యరుగారనటం ...గు లేదు, చెట్టంతమనిషిని అందులో ఆర్థిక ...ఖోద్యోగిని పట్టుకుని. ఆయనకు జీతం ...30 రూ||లు. అందులోసగం నాకు లేదు— ...డు ప్యాసులున్నాయని మా ఆవిడ గర్వ ...డుతుందిలెండి. ఆడవాళ్ల స్వభావం అంతే- ...ందుమీదా తెలియదు) స్వామినాథన్ ...గారికీ శ్రీమతి స్వామినాథన్ గారికీ హిందీ ...అక్షరంముక్క రాదు. అంచేత భాషాంతరీ ...కరణ సమస్య నా పీకకు చుట్టుకుంటుంది. ...రాలు సారాలు, రోడ్డుమీదపోయే పాత ...సీసాలకూ బూడ్సుల జోళ్లకూ (బూడ్సుల ...అంటే గ్నాపకంవచ్చింది. నా ఫ్లస్సు ...డు పాతికరూపాయలది మరమ్మత్తుకోసం ...సినబుట్టలో దాచానా-అది కనపడ్డం లేదు. ...మంటే దొంగచూపులూ వెకిలినవ్వూనూ! ...వాళ్ళమందుకుపోతుంది. సైన్‌లెస్ స్టీలు ...గ్నో, జాడీవో, యిత్తడిగిన్నో పుచ్చుకుని తయారవుతుంది యెదురుగుండా) మారుగా గిన్నెలూ సీసాలు అంటగట్టేవాళ్లను పిల వాలి. ఆవిడ చొరవగావచ్చి శంకర్ని పిక్కీవో, ఇలస్ట్రేటెడు వీక్లీవో యిమ్మని అడుగుతుందా-యింగ్లీషురాని యీ యింట్లో జీవానికెందుకొచ్చిన జెలసీ చెప్పండి. ఆవిడ నాతో యింగ్లీషులో మాట్లాడగానే తనకు నమ్మకం కుదిరేట్టు తర్జుమాచేసి చెప్పాలి. ఆవిడదంతా బడాయిట - ఈ హిందీ రాక పోవటం, ఆదివారంనాడు నా అదృష్టంకొద్దీ స్వామినాథన్ గారు 530 రూ||ల. జీతగాడు యింట్లో వుంటూండగా తెలురావటం, దాన్ని నేను తన సలహామీద తక్కున వెళ్లి నిలుచున్న పాట్న చంపటం,యిదంతాజరిగాక మా విదేశీవ్యవహారాలు రప్చర్ లేకుండానే సాగిపోతాయని నాకు నమ్మకం కుదిరింది.

ఈలోగా మళ్లీ శెలవురోజు వచ్చింది.

(గత సంచిక తరువాయి అన్నట్టు శెలవు రోజు వస్తేనేగాని మళ్లీ కథ నడవదు.)మాకు కూడా రైల్వేలో ఫించనుపద్ధతి ప్రవేశ పెట్టారని హడావిడిగావుంది. ఆ వాకబులు కొత్త ఆర్థికశాఖలో గజటెడు ఆఫీసరు స్వామినాథన్ గార్ని అడిగి తెలుసుకుందా మని (తేలును చంపిన కృతజ్ఞత వుండకపోదా అని) కాఫీకి పిలిచాను. ఏమాట కామాటే చెప్పుగోవాలి. గజిటెడాఫీసరునని పిసరంత గర్వంకూడా లేదు స్వామినాథన్ గారికి. చాలా నిరాడంబరమైన వ్యక్తినూ, కించిత్తు భార్యాభయం వున్నప్పటికీ, భోళామనిషి, (మనవాడికాపాటి హోదావచ్చేసరికి గుడ్లు మీదకు పోవుటండీ!)

మీద పంకా తిరుగుతోంది. వాతావరణం అప్పటివరకూ ప్రశాంతంగానే వుంది. కథ ముగిసేవేళకు ఎట్లా మారుతుందో చదువరులు కొంచెం ఓపికపట్టాలి! ఇహ మా సంభాషణ డొంకతిరుగుళ్లు లేకుండా, సెల్యులాయిడూ న్యూసుప్రింటూ వేస్తుగానక్కర్లే కుండా సూటిగా తూచినట్లు వాడిన శబ్దాలతో సాగింది.

నేను- 'ఫించన్ పుచ్చుకుంటే నాకేం లాభం చెప్పండి!'

ఆయన- 'నీజీతం సగటున రెండువంద లనుకో—ముప్పైరెండేళ్లు సర్వీసు దాటే సరికి నీ ప్రావిడెంటు ఫండు సుమారు ఆరువేలు దాటొచ్చు. చక్రవడ్డీ వొకవెయ్యి కలుపుకో-బోనస్ ఆరువేలు పదమూడు వేలు వస్తాయీ. గ్రాచ్యుటీ అప్పుడూ యెప్పుడూ యిస్తారు. అవునా?

'నేను చచ్చిపోయినా యిస్తారు మా ఆవిడకు. మరి ఫించన్ పుచ్చుకుంటే రిటైరయాక బ్రతకొద్దుటండీ?'

'సరిగ్గా విను. నువ్వు ఐదొందలన్నా ఆఖరి జీతం పుచ్చుగోకుండా రిటైరవవు. అందులో 3/8 వంతు 188.25 చొప్పున 12 × 10, 120 మాసాలకు 17,600 సుమారుగా ముట్టుందా, ఇందులో నీకు 4,500 లాభంకదా?'

'నేను రిటైరయాక బ్రతక్కపోతేనో...'

'నువ్వు టక్కున చచ్చిపోయినా నష్టం లేదు. ప్రభుత్వం మీయావిడకు అన్యాయం చెయ్యదు. పదేళ్లు 50% ఫించను ఆవిడకు యిస్తారు. అంటే ఎనిమిది వేలు—'

'మరి నేను అర్థమధ్యస్తంగా ఏ రైలు క్రిందపడో, కారుగుద్దేసో పరమపదించాననుకోండి. అప్పుడూ నా పెళ్లాం వునూరుమని యేడుస్తుంది.'


'వినమంటూంటే-ఫించను పుచ్చుగున్నాక నువ్వు మరో పదేళ్లలో హఠాత్తుగా చచ్చిపోయినా, చచ్చినట్లు ప్రభుత్వం గ్రాచ్యుటీ 50% కలిపి నీ భార్యకు యిచ్చుకోవాలి యిస్తుంటుంది పదేళ్లవరకూ. అదే లాభం-ఇక నువ్వు ప్రమాదవశాత్తూ మరణిస్తే, అందుకో సుళువు చెబ్తాను విను. ఇప్పుడు నువ్వు ప్రావిడెంట్ ఫండు నెలా పదో పరకో ఇస్తున్నావా, ఆ మొత్తం ఇన్సూర్ చెయ్యి నాలుగు వేలకు. రిస్కు ఎల్లానూవుంది. నువ్వొకవేళ పదేళ్లలో గుటుక్కుమన్నా, అవో నాలుగు వేలు, గ్రాచ్యుటీ మూడు వేలు, ఫించన్ పెట్టి నీభార్య దర్జాగా సంతోషంగా కాలం గడుపుతుంది పదేళ్ళవరకూ.'

ఈ 'దర్జా' 'సంతోషం' అన్న మాటల్ని వింటున్న కిటికీలోని నాలుగు జతల కళ్ళు వుఱుముతిమినట్లు—వంట యింట్లో ఏదో పెద్ద చప్పుడయింది. ఇద్దరం కంగారుగా వీధిలోకి పారిపోయొచ్చేశామనుకోండి. ఆగిన్నెల కంచాల విసురుడులో (మాకేం గాయాలాటివి తగలేదనుకోండి) మాపరుగులో మేవిద్దరమూ చెరో రోడ్డు పుచ్చుగుని వినయనగర్ బస్సుస్టాపింగు దగ్గర మళ్ళీ కలుసుకున్నాం.

సరే — నేనేమో రైల్వే గుమాస్తాని... మరి ఆయన గజిటెడాఫీసర్ మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్... కాస్త వెనకా ముందూ చూసుగోనక్కర్లా? యెంత వీర పత్నిఐనా ఇన్ని మాట్లు బుజువు చేసుకోవాలా?

స్వామినాథన్ గారు బస్ నంబరు 27 లో దూరి చిరునవ్వు నవ్వారు. నేను అప్రయత్నంగా చేయివూపుతూ 'యూథర్ రోడ్డు' బస్సుకోసం స్టాపింగులో క్యూలో గుండె మీద చేయి వేసుగుని నిలబడ్డాను.

ఐతే మామూలు మనిషికన్నా పరుగెత్తే మనిషి గుండె నిముషానికి యెన్ని మార్లు ఎంత వేగంగా కొట్టుకుంటుందీ యెవరన్నా మెడికల్ స్టూడెంటుని అడిగి తెలుసుకోవాలి.★

నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, నిక్షాత, నిస్సత్తువ వగైరా హరించి. బలము రక్తవృద్ధికల్గించును. 20 తు. డబ్బి రు. 3-4-0.పోస్టేజి రు.1-1-0.
సి. ఏ. అండ్ కంపెనీ, (ఆయుర్వేద సమాజం రెడేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా.